

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్

**ఘట్‌కేసర్, మే 25, ప్రభాతవార్త:** ప్రజాస్వామిక విలువలు పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బోగ అర్జున్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 215వ వారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించారు. ఘట్‌కేసర్ జడ్పీహెచ్‌ఎస్ 1971-72 పూర్వ విద్యార్థి బోగా అర్జున్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్తఎం.అరుణ్‌కుమార్‌అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అర్జున్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వం చాటిన అంబేద్కర్‌ను నిత్యం స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు. ౧. బోధిసత్వ అంబేద్కర్ రచించిన బుద్ధుడు, ఆయన మతం భవిష్యత్తు మే 1950పై అరుణ్‌కుమార్ తెలియజేశారు. అనంతరం అందరూ భారత రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేశారు. అధ్యక్షులు మేకల దాసు, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బండారు రాందాసు, నాయకులు కె.సత్యం, రాజేశ్‌కుమార్, వెంకటేశ్వర్లు, గణేశ్‌గౌడ్, జగదీష్, శ్రీరామ్, కృష్ణంరాజు, నిఖిల్, ఉపేందర్, విష్ణు, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రామ పాలన అధికారి పరీక్ష

**-పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 25, ప్రభాతవార్త:** గ్రామా పాలన అధికారి పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఆదివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గ్రామ పాలన అధికారి పరీక్షను నిర్వహించడం జరిగింది. ఇట్టి పరీక్షకు 150 మంది అభ్యర్థులకు గా ను 143 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారి పరీక్షకు హాజరు కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ముందుగా జిల్లా కలెక్టర్ ప్రశ్నపత్రాల ౧ సంబంధిత అధికారుల సమక్షంలో సీల్ ఓపెన్ చేశారు. కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, ఆర్‌డిఓ వాసుచంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఈ-సెక్షన్ సూపరింటెండెంట్ నేహామత్ అలీ పాల్గొన్నారు.

## ఘనంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణం

**హాజరైన ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి**



**మేడ్చల్, మే 25. ప్రభాతవార్త :** లోక కళ్యాణం కోసం శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని మేడ్చల్ పట్టణంలోని లక్ష్మీ కళ్యాణ పండపంలో ఆదివారం స్థానికుడు విష్ణు శౌర్య ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మంగళ వాయిద్యాలతో కనుల పండుగగా జరిగింది. గోవిందా నామస్మరణతో పట్టణంలో స్వామి వారి ఉచ్చరణ పట్టణంలో మారుమ్రోగింది. ఈ కళ్యాణం ఉత్సవంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కళ్యాణం కోసం కళ్యాణం నిర్వహించడం అభినందనీయమని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఇతరులసంక్షేమాన్నికోరిచేసేపనులు సఫలీ కృతమౌతాయని, పరుల మేలు కోసం మంచి చేసే వారు ఎల్లవేళలా క్షేమంగా ఉండే విదంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీరాష్ట్ర నాయకుడు విక్రంరెడ్డి. నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల నాయకులు కిసన్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్, రాజు, ప్రతాప్, వంశీ, పుష్పరెడ్డి, హేమలతారెడ్డి, శోభారెడ్డి, రవి పాల్గొన్నారు.

## జిల్లాల్లో గ్రామ పాలన అధికారి పరీక్ష ప్రశాంతం



పాలన అధికారి పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న డిఆర్‌ఓ హరిప్రియ, అధికారులు

### సందర్శించిన.. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 25, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో గ్రామ పాలన అధికారి పరీక్షప్రశాంతంగా జరిగింది. ఆదివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని కూకట్‌పల్లిలోని మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పాలన అధికారి పరీక్ష కేంద్రాన్ని ఆయన డిఆర్‌ఓ హరిప్రియతో కలిసి సందర్శించి తనిఖీలుచేశారు.

ముందుగా పరీక్ష ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి పరీక్ష కేంద్రం వద్ద 144సెక్షన్ అమలు గురించిసంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పరీక్షలు రాయటానికి వచ్చిన అభ్యర్థుల హాల్‌టికెట్స్‌ను పరిశీలించారు.

పరీక్ష ప్రశాంతంగ జరగటానికి పూర్తి ఏర్పాట్లు జరిగి ప్రశాంతంగ నిర్వహించటం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

పరీక్షా కేంద్రం వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. గ్రామ పాలన అధికారి పరీక్ష నిర్వహణలో అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయటం జరిగింది.

ఈ పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్‌తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ కూడ సందర్శించారు.

## తాగునీటి సమస్య పరిష్కారం



**పెద్దేముల్, మే25, ప్రభాతవార్త:** తాండూరుఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో తాగునీటి సమస్య పరిష్కారం అయిందని ఏ బ్లాక్ అధ్యక్షుడులొంకనర్సిములు అన్నారు. గత ఎన్నో రోజుల నుంచి తాగునీటికి ఇబ్బందులుపడుతుండటంతో ఆదివారం పెద్దేముల్ మండలం దారునివాగు తాండాలో ఎమ్మెల్యే ఆదేశాలత ోకాంగ్రెస నాయకులుబోరు బావిని వేయించారు .ఈ సందర్భంగా లొంక నర్సిములు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరిస్తున్నామని అన్నారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్‌పార్టీ ప్రదాన ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాన్యనాయక్, జైరాంతాండా అధ్యక్షులు పరశురామ్, గ్రామస్థులు సురేష్, తారాసింగ్, మెగాసింగ్, రాంరెడ్డి, పూర్యనాయక్, రవిందర్, మోహన్, నరేష్, శివరాజ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు .పెద్దేముల్‌లోఎల్ఎన్ఆర్‌యువసేన అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేషస్పందన లభించింది. మండల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్‌గుప్తా, యూత్ కాంగ్రెస్‌అధ్యక్షుడుమహేష్, మంబాపూర్ యంపిటిసియాలాటి శ్రీనివాస్ ,ఎన్ఎన్ఆర్‌యువసేన అధ్యక్షులు సంగమేశ్వర్, లొంకరాములు, విజయ్, వెంకట్, సచిన్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్నారిలే నిరాహార దీక్షలు



**శంకర్‌పల్లి, మే25, ప్రభాతవార్త:** గిరిజనుల భూములను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కొండకల్ తండావాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారంతో 135వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాడుతూ బడా వ్యాపార సమస్యలకు చెందిన వారు తమ భూములను ఆక్రమించుకొని తమ పైన కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. ఈవిషయమై ఆందోళనచేస్తుంటేస్పందించాల్సిన పాలకులుప్రభుత్వం పట్టించుకోక పోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 82 ఎకరాల భూమికి సంబంధించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## క్షయ వ్యాధి నివారణ శిబిరాలను వినియోగించుకోవాలి

**ధౌల్తాబాద్, మే 25ప్రభాతవార్త**

టీబీ ముక్తభారత్‌అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయవ్యాధి నివారణ శిబిరాలను వైద్యాధికారులు నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారిణి డాక్టర్‌ఎం.అమూల్య ప్రియదర్శిని తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారంఅమెమాట్లాడుతూ ఈనెల 27న మండలంలోని మాటూర్‌గ్రామంలో క్షయవ్యాధి నిర్ధారణ క్యాంప్ ఉంటుందని, ఇట్టి క్యాంపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు, బీపీ, షుగర్, డయాలి స్స్, హెచ్ఐవీ లాంటి వారిని కూడా ఈక్యాంపులోపరీక్షించడంజరుగుతుందని అన్నారు. రెండు వారాల నుంచి దగ్గు ఉన్నవారు, సాయంత్రం సమయంలో జ్వరం రావడం, బరువుదగ్గడం, ఛాతిలోనొప్పిరావడంతదితరలక్షణాలు ఉన్నవారు ఈ క్యాంపులో పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారిణి తెలిపారు. ఈ క్యాంపు క్షయవ్యాధినివారణఅధికారి డాక్టర్‌రవీంద్రయాదవ్ అద్వర్యంలో జరుగుతుందని వైద్యాదికారిణి తెలిపారు.

## రాష్ట్రపరువు, ప్రతిష్టతలను కాంగ్రెస్ సర్కార్ మంటగలిపింది

**- రాష్ట్ర మహిళా కమీషన్ స్పందించి విచారణ చేపట్టాలి**
**- మాజీవిద్యాశాఖమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, మే 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ పరువును, భారతదేశ ప్రతిష్టను మంట గలిపిందని రాష్ట్రమాజీ విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డిపేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మధ్య వయసుఉన్న పురుషులను ఆనందపెట్టాలని తమపై ఒత్తిడితీసుకువచ్చారని తమను వేశ్యలాగా చేశారంటూ ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూపోటీలనుంచి మధ్యలోనే తప్పుకుని స్వదేశానికి వెళ్లిపోయారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన మిస్ వరల్డ్ పోటీల్లో ఇలాంటి ఘటనలు జరగడం, అది కూడా మన రాష్ట్రంలో జరిగినప్పుడే తెరపైకి రావడం ప్రభుత్వ తీరుపై, నిర్వాహకుల తీరుపై అనేక అనుమానాలు కలిగిస్తోంది. చాలా గ్రాండ్‌గా ఈ వేడుకలు నిర్వహిస్తాం..పోటీదారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండాచూస్తాం.

.ఈపోటీలతో పెట్టుబడులు వస్తాయి. యువతఉద్యోగాలు వస్తాయి అంటూ ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు.. మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగేఆరోపణలకు సమాధానం ఇవ్వాలన్నారు.

ఇది కేవలం నిర్వాహకులపై చేసిన ఆరోపణ కాదు, మన రాష్ట్ర రాజధానిలో ఈ పోటీలు జరుగుతున్నాయి కాబట్టి ఇది మన రాష్ట్ర ప్రతిష్టకు, మన దేశ పరువు, ప్రతిష్టలకు సంబంధించిన విషయ మన్నారు. దీనిపై వెంటనే విచారణకు ఆదేశించాలని ప్రపంచదేశాల నుంచి వచ్చిన యువతులనువేధించింది. ఆ వేధింపులకు కారణమైంది ఎవరూ..ఆ వ్యక్తులుఎవరూ. ఈ అంశాలన్ని బయటకు రావాల్సిన అవసరం ఉంది. దీనిపై వెంటనే రాష్ట్రమహిళా కమిషన్ స్పందించి విచారణ చేపట్టాలి అలాగే జాతీయ మహిళాకమిషన్ కూడా ఈ అంశంలో జోక్యం చేసుకోవాలన్నారు. రాష్ట్ర, దేశపరువు, ప్రతిష్టతలను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచదేశాల నుంచి పోటీల కోసం వచ్చి యువతులతో అసభ్యంగా ప్రవర్తించిన వారు, వారితో అసభ్యకరమైన పనులు చేయించాలని ప్రయత్నించిన వారు ఎంతటి వారైనా వారిపై కఠినచర్యలు తీసు కోవాలన్నారు. ఈవిషయం పై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు.

## పేద,మధ్య తరగతి వారికి సిఎం రిలీఫ్ ఫండ్ అండ

**టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్**
**..బాధితునికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేత**



బాధితునికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్,పాల్గొన్న పార్టీ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, తదితరుల దృశ్యం

**శామీర్‌పేట,మే 25, ప్రభాతవార్త:** పేద, మధ్య తరగతి ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని, ఆర్థికంగా ఆదుకుంటుందని టిపిసిసి ఉపాధ్యక్షులు ,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూరవజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారంఉదయంశామీర్‌పేటమండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లకు చెందిన తలగామ రాజ్‌కుమార్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 43వేల రూపాయలు ఆర్థిక సహాయం వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరుకావటంతో ఆయన బాధితునికి ఆ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ ౧. రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు అందించటానికి సిఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించటానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం, అదే విధంగ ఎల్‌ఓసిలు కూడ అందిస్తుందని వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారుడు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌కు, జిల్లా ఆర్టీఏ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డిలకు ఆయన దన్యవాదాలు తెలిపారు. ఈ చెక్కు పంపిణీ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, దేరయాంజాల్ రామాలయ చైర్మన్ పెండెం లక్ష్మీనారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్‌యాదవ్, నాయకులు తలగామ దర్శన్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పెండెం మణితేజ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు



**శామీర్‌పేట, మే 25, ప్రభాతవార్త**

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో మేడ్చల్ జిల్లా స్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ పోటీలుజరిగాయి. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో మేడ్చల్ జిల్లా స్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బాలబాలికలు ఈ అథెట్టిక్స్ పోటీల్లో పాల్గొన్నారు. పరుగుపందెం, షాట్‌పుట్, జావలిన్ లాంగ్‌జంప్, తదితర ఈవెంట్స్‌లో అండర్-8, అండర్-10, అండర్-12 విభాగాలలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. వీటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు క్రీడాకారులు జూన్1న హైదరాబాద్‌లో జరిగే 14వ రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు మేడ్చల్ జిల్లా తరపున క్రీడాకారులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసిషియేషన్ వైస్‌ప్రసిడెంట్ అశోక్‌కుమార్, జాయింట్ సెక్రటరీ దయాల్, టెక్నికల్ కమిటీ మెంబర్స్ తిరుమలరావు, వివిధ పాఠశాలల పిడి టీచర్స్, క్రీడాకారులు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## మహదేవుని ఆలయంలో భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు

**-పార్వతీమాత అమ్మవారికి సామూహిక కుంకుమార్చన**
**-వీరశైవ సంఘం ఆధ్వర్యంలో రుద్రాభిషేకం**



సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

**కొడంగల్, మే 25ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణంలోని శ్రీమహదేవుని ఆలయంలో ఆదివారం మాస శివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ భజన మండలి అద్వర్యంలో లింగాష్టక పారాయణం, అనంతరం పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచదార, సుగంధ ద్రవ్యాలతో స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. తెలంగాణా రాష్ట్ర సాధు పరిషత్ రాష్ట్ర అద్యక్షులు శ్రీమాణికేశ మహాసంస్థాన్ పీఠాధిపతులు శంకర్ స్వామిజీ అద్వర్యంలో పార్వతీమాత అమ్మవారికి 201 మంది మహిళలతో సామూహిక కుంకుమార్చన చేశారు.

లక్ష విగ్రహాల పంపిణీ లక్ష్యంతో దేశంలోని వివిధ రాష్ట్రాలలో పర్యటిస్తు తన స్వంత డబ్బులతో తయారు చేసిన మహాలక్ష్మీ అమ్మవారి విగ్రహాలకు సామూహిక కుంకుమార్చన అనంతరం మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా భక్తిభావనతో ఏదైనా సాధించవచ్చని సాధు పరిషత్ రాష్ట్ర అద్యక్షులుశంకర్‌స్వామిజీ అన్నారు. భారతదేశం సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని, భారతీయులంతా అధ్యాత్మిక చితన అలవర్చుకోవాలని అన్నారు. భక్తిభావనతో ఏదైనా సాధించవచ్చని, ప్రతి ఒక్కరు రోజులో కొంత సమయం అధ్యాత్మికతను పెంపోందించుకోవాలని అన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తు ఇప్పటివరకు 6వేలకుపై విగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. తెలంగాణా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తు 16వందల విగ్రహాలు ఆదివారం కొడంగల్‌లోని శ్రీమహదేవుని ఆలయంలో 201 విగ్రహాలను మహిళలకు అందించినట్లు ఆయన తెలిపారు. భగవంతుడిని భక్తితో ఆరాధిస్తే శక్తిసామర్యాలు పెరుగుతాయని అన్నారు.

స్వంత బంధానికి మెక్షానికి మనసే కారణమవుతుందని అన్నారు. చెంచలమైన మనస్సును భక్తితో జయించాలని అన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు నారాయణ, రవికిరణ్, ౧ ండరీకు, వెంకటయ్య, బీజేపీ జిల్లా రాజశేఖర్‌రెడ్డి, కొడంగల్ విహెచ్‌పీ, హిందువాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంకు సిపిఐ పోరాటాలే కీలకం

**పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**..జరిగిన జిల్లా సిపిఐ మహాసభ..భారీ ప్రదర్శన ర్యాలీ.పాల్గొన్న పార్టీ ప్రతినిధులు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 25, ప్రభాతవార్త:**




ప్రజా సమస్యల పరిష్కారంకు అధికారంతో పని లేకుండా సిపిఐ అన్ని వర్గాలకు అండగా ఉంటూ పోరాటాలు చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. ఆదివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా సిపిఐ 4వ మహాసభలు ఇసిఐల్‌లోని బంజారా పంక్షన్‌హాల్‌లో జరిగింది. జిల్లా మహాసభల సందర్భంగా పార్టీ ప్రతినిధులతో భారీ ప్రదర్శన ర్యాలీ జరిగింది. దీనిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, సహాయ కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు విఎస్ బోస్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్‌లు, పలువురు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ శ్రామిక కార్మిక, కర్షక వర్గ నిరుపేదల పక్షాణ ఫలితాలు సాధించేవరకు సిపిఐ పొరాడుతుందన్నారు. పోరాటాలతో ప్రజల్లో సిపిఐ నిలిచిపోయింది కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక వర్గాలను అణగదొక్కె ప్రయత్నం చేస్తుందన్నారు. మతాలు, ప్రాంతాల పేరిట మనుషుల మధ్య వైషమ్యాలను రెచ్చగొడుతుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో గత పదేళ్ల పాటు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రజావ్యతిరేక పాలన చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పలు హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ తప్పులను దిగజార్చిన అప్పులను సరిదిద్దలేక ఊబిలో ఇరుక్కపోయిందని ఆయన విమర్శించారు. హామీలు ఇచ్చిన పథకాలు అమలు చేసేలా అర్హులకు దక్కెలా సిపిఐ శ్రేణులు పోరాటాలు చేయాలని సాంబశివరావు పిలుపునిచ్చారు. దేశంలోనూ వామపక్ష పార్టీలు ఏకమై ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరవేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఉగ్రవాదులకు ప్రాంత తేడాలు ఉండవని, కేవలం ఇస్లాం రాజ్యలక్ష్యంగా నరమేధానికి పాల్పడుతుంటారని ఇలాంటి ఉదంతాలు అనేక దేశాల్లో తరచు చోటుచేసుకుంటాయని దీనికి దేశంలో వామపక్ష, లౌకిక శక్తులు అన్ని ఏకం కావాలన్నారు. ఈ మహాసభలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, సహాయ కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు విఎస్ బోస్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్‌లు, పలువురు పార్టీ ప్రతినిధులు, జిల్లా, మండల, మున్సిపాల్టీల నుంచి సిపిఐ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.




## శ్రీరేణుకా ఎల్లమ్మ నూతన దేవాలయం ప్రారంభోత్సంకు ఏర్పాట్లు



.మజీద్‌పూర్‌లో శ్రీరేణుకా ఎల్లమ్మ నూతన దేవాలయం ప్రారంభోత్సవ ఆహ్వానంను మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్‌కు అందజేసిన గౌడసంఘం సభ్యులు

**శామీర్‌పేట, మే 25, ప్రభాతవార్త** మజీద్‌పూర్‌లో శ్రీరేణుకా ఎల్లమ్మ నూతన దేవాలయం ప్రారంభోత్సంకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు, దీనికి మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్‌ను ఆ గ్రామ గౌడసంఘం సభ్యులు కలిసి ఆహ్వానించారు. ఆదివారం సాయంత్రం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్ గ్రామ గౌడసంఘం సభ్యులు మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్‌కు ఆహ్వానపత్రికను అందజేసి దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొనాలని కోరారు. ఈ నెల31వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు ప్రత్యేక పూజలు జరుగనున్నట్లు తెలిపారు. 31న విగ్రహాల ఊరేగింపు, జూన్ 1న విగ్రహా ప్రతిష్టకు ప్రత్యేక నిత్యపూజలు, 2న ఆలయంలో యంత్ర స్థాపన, విగ్రహాల ప్రతిష్ట, ప్రత్యేక పూజలు, 3న ఉదయం శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి కల్యాణోత్సవం, సాయంత్రం బోనాలు ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని మజీద్‌పూర్ గ్రామ గౌడసంఘం సభ్యులు పేర్కొన్నారు. మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మండల నాయకులు శశిధర్‌రెడ్డి, పలువురు గౌడసంఘం సభ్యులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేపిస్తున్న వీరన్న యాదవ్

## జ్ఞాన సమాజాన్ని నిర్మించుకోవాలి

**అక్కన్నపేట, మే 25, ప్రభాతవార్త :** డ్రగ్స్‌ని నిర్మూలించి జ్ఞాన సమాజాన్ని నిర్మించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హుస్నాబాద్ జేఏసీ నియోజకవర్గ కోఆర్డనేటర్ మేకల వీరన్నయాదవ్ అన్నారు. ఆదివారం అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి,కుందన్‌వానిపల్లి, గండిపల్లి రామవరం గ్రామాలలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం రాష్ట్రంలో గుడుంబా, సారాకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం వల్లనే వాటిని నిర్మూలించుకున్నామని, అదేవిధంగా ప్రపంచాన్ని, దేశాన్ని, రాష్ట్రాల యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం అక్కడకు వచ్చిన ప్రజలతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జేఏసి నియోజకవర్గ చైర్మెన్ కవ్వ లక్ష్మారెడ్డి, ఏపిఎం శ్రీనివాస్, డ్రగ్ నిర్మూలన పోరుయాత్ర కోఆర్డినేటర్ వేముల జగదీష్, జేఏసీ బాధ్యులతో పాటు తదితరులు ఉన్నారు.

### విప్లవాత్మక మార్పులు బిజెపితోనే సాధ్యం


మన్ కీ బాక్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న నాయకులు

**హుస్నాబాద్ రూరల్, మే 25, ప్రభాతవార్త :** దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలంటే అది భారతీయ జనతా పార్టీ, ప్రధాని మోడీ తోనే సాధ్యమౌతుందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు అన్నారు. ఆదివారం ప్రధాని మోడీ ప్రతీ నెల నిర్వహించే మన్‌కీబాత్ కార్యక్రమాన్ని పట్టణంలోని ఆరెపల్లిలో పార్టీ శ్రేణులతో కలసి వీక్షించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ ప్రతీ నెల నిర్వహించే ఈ కార్యక్రమంలో తీసుకొచ్చిన మార్పులు, అభివృద్ధిగురించి చర్చించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవి, అనంతస్వామి , ఆకోజు అరుణ్ కుమార్, శ్రీనివాస్, కిషోర్ తదితరులు ఉన్నారు.

### అభివృద్ధి పనులు పరిశీలించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్


డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న లింగమూర్తి

**హుస్నాబాద్ రూరల్, మే 25, ప్రభాతవార్త :** పట్టణంలో జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న డ్రైనేజీ (మురుగు కాలువల) నిర్మాణ పనులను ఆదివారం సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ కాల్వల నిర్మాణ పనుల పురోగతిని మంత్రికి తెలియజేశారు . అనంతరం హుస్నాబాద్ బస్టాండ్‌లో ఈదురు గాలులతో కురిసిన వర్షాలకు ఊడిపోయిన పివోపిలను పరిశీలించి వెంటనే వాటిని సరి చేయాలని డిపో మేనేజరు వెంకన్నకు ఫోన్‌లో తెలియజేశారు.

## వృధాగా పోతున్న నీటిని ఆపాలి

**బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ రవిందర్‌గౌడ్**


వృధాగా పోతున్న నీటిని పరిశీలిస్తున్న బిఎస్‌పి నాయకులు

**హుస్నాబాద్ టౌన్, మే 25, ప్రభాతవార్త :** ఎల్లమ్మ చెరువు నుండి వృధాగా పోతున్న నీటిని అధికారులు వెంటనే ఆపాలని బిఎస్‌పి పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం చెరువు తూము నుండి వృధాగా పోతున్న నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా తూము కింద ఉన్న భూములతో రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల నుండి నీరు వృధాగా పోతున్న సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో సమాధానం చెప్పాలన్నారు. నీరు వృధాగా పోతున్న కారణంగా తూము కింద భూములు ఉన్న వరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ విషయంలో అధికారులు వెంటనే స్పంధించాలని లేని పక్షంలో రైతులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు . కార్యక్రమంలో నాయకులు ఆకుల శ్రీనివాస్, తిరుపతి, రవి, రాములు,మణిదీప్ ఉన్నారు.

### తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**వర్గల్, మే 25 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నెంటూర్ గ్రామానికి గతంలో గజ్వేల్ నుండి సికింద్రాబాద్‌కు బస్సు సౌకర్యం ఉండేదని, కొన్ని రోజులుగా బస్సు సౌకర్యం నిలిపివేశారని ఆ గ్రామ యువకులు పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి బస్సులు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే సంగారెడ్డికి వెళ్లే బస్సులను కూడా తమ గ్రామం మీదుగా వెళ్ళేలా ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు రంగు ప్రదీప్‌గౌడ్, ఎర్రవల్లి మధుగౌడ్, కిచ్చుగారి పాండు, ఎర్రవల్లి భానుగౌడ్, ఎలగందుల నవీన్, బన్నీ, కృష్ణ పాల్గొన్నారు.


జిపిపి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యువకులు

# జూలై 27న 4వ మహాసభలను విజయవంతం చేద్దాం

**ఏఐటీయుసి రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్**


మాట్లాడుతున్న యూసుఫ్

**రామచంద్రాపురం, మే 25, ప్రభాతవార్త:** జూలై 27వ తేదీన జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో నిర్వహించే ఏఐటీయూసి మహాసభలను జయవంతం చేయాలని ఏఐటీయూసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్ పేర్కొన్నారు. ఆదివారం బిహెచ్ఈఎల్ టౌన్షిప్‌లో ఏఐటీయూసి యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ఏఐటీయూసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జూన్, జులై మాసాల వరకు యూనియన్ జనరల్ బాడి సమావేశాలు జిల్లా ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు నీరుడు సాయిలు, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ ఆధ్వర్యంలో జరుపుకోవాలని సూచించారు.1920కి ముందే కార్మిక సంఘాలు, యూనియన్లు ఏర్పాడ్డాయని, గత ప్రభుత్వాలు వామపక్ష ట్రేడ్ యూనియన్‌ల జోలికి రాలేదని, నేడు కేంద్ర ప్రభుత్వం అణచివేత దోరణితో వ్యవహరించడం సరికాదన్నారు. 44 చట్టాలను 29కి కుదించి 4 కోడ్‌లుగా తీసుకు వచ్చి ఆదాని అంబాని నల్ల కుబేరుల కార్పోరేట్ శక్తులకు అనుకూలమైన పరిపాలన సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కార్మికుల 44 చట్టాలను యధావిధిగా పునరుద్దరించాలని, కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే నిరంతరం పోరాటాలు ఉధృతంచేసి బుద్ది చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు, ఆఫీస్ బేరర్స్ వెంకటరాజ్యం, ఆనంద్ కుమార్ సలీం, ఆంజనేయులు, శివశంకర్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

**పొడిచాన్ పల్లి తండాలో ఉచిత న్యాయ సలహా శిబిరం**

## భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

**పాపన్నపేట, మే 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పొడ్చెన్‌పల్లి తండాలో మే 24 , 25 తేదీలలో భూ భారతి చట్టంపై అవగాహన, ఉచిత న్యాయ సహాయ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హైకోర్టు న్యాయవాది, మాజీ సర్పంచ్ శ్రీకాంత్ తన సహచర హైకోర్టు న్యాయవాదుల సహకారంతో ఏర్పాటు చేశారు. భూ భారతి చట్టం, రిజిస్ట్రేషన్, భూమి హక్కులు, కుటుంబ, సివిల్, క్రిమినల్ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పొడ్చన్ పల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబరు 1168, కొత్తపల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబరు 342 లలో దాదాపు వందకు పైగా పేద గిరిజన రైతులు పాత పాసుపుస్తకాలను కలిగి ఉండి భూములను సాగు చేసుకుంటున్నప్పటికీ, వారికి కొత్త పాసుపుస్తకాలు ఇవ్వకపోవడంతో వారు రైతు భరోసా, రైతుబీమా వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను లబ్ది పొందడంలో అనర్హులుగా పరిగణించబడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తపరిచారు. కొంతమంది బాధితుల సమస్యలను న్యాయవాదులు ప్రోబోనో(ఉచితం)గా స్వీకరించి, వారికి న్యాయ పరంగా సహాయం అందిస్తూ పరిష్కార మార్గాలను సూచించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ - గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం జరిగితే, ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెరిగి, న్యాయస్థానాలను ఆశ్రయించగల ధైర్యం కలుగుతుంది, అని తెలిపారు. ఈ శిబిరంలో తెలంగాణ హైకోర్టుకు చెందిన యువ న్యాయవాదులు నల్లపు మణీదీప్, వి. చంద్రకుమార్ మరియు బి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### బోరంచలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ


బోరంచలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, మే 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామంలో ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని, అణగారిన వర్గాల నుంచి వచ్చిన మహనీయులని కొనియాడారు. అణగారిన వారి కోసం రాజ్యాంగాన్ని రచించి రిజర్వేషన్‌లు తెచ్చి ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సూచించారు. మహిళలకు డిగ్రీ పూర్తి చేసుకునేవరకు వివాహాలు చేయవద్దని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు అనంతయ్య, మక్బుద్, దుర్గ ప్రసాద్, సంగన్న, గుండు పాటిల్, గుర్రపు మచ్చేందర్, మారుతి, దీపక్‌రెడ్డి, అఖిలేష్‌రరెడ్డి, మల్లప్ప, దిలీప్‌రెడ్డి, శ్రీకాంత్, ఆనంద్, జై భీమ్ ఆర్మీ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### 28న ఎఆర్ఎఫ్ పరిశ్రమలో గేట్ మీటింగ్

**సదాశివపేట, మే 25, ప్రభాతవార్త:** ఈ నెల 28వ తారీఖున పట్టణ శివారులోని ఎంఆర్ఎఫ్ కర్మాగారంలో జరిగే కార్మిక సంఘం ఎన్నికలను పురస్కరించుకుని ఆదివారం పరిశ్రమలో ఎఆర్ఎఫ్ టైర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎంఆర్ఎఫ్ టైర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది వి ప్రకాష్ గేట్ మీటింగ్‌లో పాల్గొని కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కర్మాగారంలో కొనసాగుతున్న పరిణామాలను ఎదుర్కోవడంలో టీఎంటిడబ్ల్యూ అని గుర్తుచేశారు. టిఎంటిడబ్ల్యూ యూనియన్‌ను ఎన్నికల్లో గెలిపిస్తే స్టాండింగ్ ఆర్డర్స్‌లో మార్పులుచేస్తామని, చట్టబద్ధమైన ఉద్యోగ భద్రత కల్పిస్తామన్నారు. మెరుగైన మెడికల్ పాలసీ, ప్రస్తుతం ఇంగ్లీషులో ఇస్తున్న చార్జ్ షీటును కార్మికులకు అర్ధమయ్యేలా తెలుగు భాషలో అందించడం జరుగుతుందన్నారు. కార్మాగారంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు న్యాయం చేస్తామని, అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపకులు రుద్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు షబ్బీర్‌అలీ, ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, జరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, రత్నం, శ్రీనివాస్, సుబుద్ది, వెంకట్, ఇండస్ట్రీయల్ వర్కర్స్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షులు గోవర్దన్, కార్మికులు పాల్గొన్నారు.


గేట్ మీటింగ్‌లో పాల్గొన్న కార్మికులు


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

### బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఆంధ్ర జలదోపిడి

**చిన్నకోడూరు, మే 25,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఆంధ్ర జలదోపిడికి పాల్పడిందని..జలదోపిడి విషయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడే కనీస నైతిక హక్కు లేదని వర్కర్స్ కాంగ్రెస్ కమిటి జిల్లా అధ్యక్షులు అంకర్ మధు అన్నారు. చిన్నకోడూరులో ఆదివారం ఆయన పార్టీ శ్రేణులు కొండ శ్రీనివాస్‌రెడ్డి,మిట్టపల్లి కనకరాజు, పల్లె రాజు, దానబోయిన శంకర్‌లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ బౌండరీ నుంచి ఆంధ్రకు నీళ్ల వదులుతున్నారని స్వయంగా అప్పటి సిఎం జగన్ అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. చేతగాని మాజీ సిఎం కెసిఆర్ చేతగానీ మాజీ నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావుల వలనే ఇష్టం వచ్చినట్లుగా ఆంధ్ర మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నీటిని అక్రమంగా ఆంధ్రకు మళ్లించుకున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులు సక్రమంగా పని చేస్తే ఆంధ్ర నాయకులు మన నీటిని ఏవిధంగా తీసుకెళ్తారని ప్రశ్నించారు. ఈవిషయాన్ని ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి గతంలో పలు మార్లు ప్రస్తావించారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి దమ్మున్న నాయకుడని వ్యాపారాల కోసమో కమిషన్ల కోసం తెలంగాణ సమాజాన్ని ఎవరి కాళ్ల దగ్గర పెట్టబోరని పేర్కొన్నారు. హరీష్‌రావు ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు.

### భగత్‌సింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ


రామాయంపేటలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 25, ప్రభాతవార్త :** భగత్ సింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామాయంపేట పట్టణంలో ఆదివారం తిరంగా బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద నుండి పట్టణ పురవీధుల గుండా భారత మాత కీ జై అంటూ దేశ భక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఫౌండేషన్ నాయకులు రవినాయక్ భారత మాత చిత్ర పటానికి పూల మాలవేసి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ తో త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి పాకిస్తాన్ ఉగ్ర వాద శిబిరాలను ధ్వంసం చేయడం, మన రక్షణ రంగం శక్తీ సామర్థ్యాలు ప్రపంచం మొత్తం చూసిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా దేశం అడుగులు పెడుతోందని, ఇండియా శత్రు దేశాన్ని వదిలే ప్రసక్తి లేదని తెలిపారు. ఈ దేశంలో ఉండి శత్రుదేశాలకు సహకరిస్తున్న వారిని ఈ దేశం నుండి తన్ని, తరలి వేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పాకిస్తాన్ పై విజయం, బలమైన దేశ నాయకత్వం, భారతీయులు సగర్వంగా చెప్పుకునే సందర్భం అని గుర్తుచేశారు. దేశ ప్రజలందరూ సైన్యానికి, ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నారన్నారు. ఈ పరిస్థితుల్లో ఈ దేశ పౌరులై ఉండి దేశానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న వారికి హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శంకర్ గౌడ్, నరేందర్, సతీష్, నాగరాజు, భరత్, బండి గిరి, నాంపల్లి, స్వామి ,కార్తీక్, నాగరాజు, మరియు హిందూ సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ దప్పల్లి గ్రామ అధ్యక్షుడిగా ప్రవిణ్

**చిన్నశంకరంపేట,మే 25, ప్రభాతవార్త:** మండల పరిధి ధర్పల్లి కాంగ్రెస్ కమిటీ నూనత కార్యవర్గాన్ని ఆదివారం ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్పల్లి గ్రామ అధ్యక్షునిగా చింతకుంట ప్రవిణ్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మల్లయ్య, ఉపాధ్యక్షునిగా అంజాగౌడ్, బాలేష్, సహయ క్యాదర్శులుగా పెంటారెడ్డి, ముఖ్య సలహదారులుగా కిష్టయ్య, సభ్యులుగా నెల్లూరు, కుమార్, సురేష్, వెంకటయ్య, కొమరయ్య, మల్లేష్, మహేశ్వర్‌రెడ్డి, లక్ష్మన్, దుర్గయ్య, సుధాకర్, ఖాసిం, సోషల్ మిడియా శ్రీకాంత్‌లు ఎన్నికయ్యారు.

**జంగరాయి గ్రామ అధ్యక్షుడిగా విద్యాసాగర్ రెడ్డి**

మండల పరిధి జంగరాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా ఆర్.విద్యాసాగర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శిగా ప్రభాకర్, కోశాధికారిగా రాజు, కార్యదర్శిగా లక్ష్మీపతి, అంజయ్య, కార్యవర్గసభ్యులుగా ప్రశాంత్‌రెడ్డి, బండెల నర్సింలు, పడాల శ్యామ్, గాల్‌రెడ్డి, సిద్దిరెడ్డి, వీరాచారి, చిన్న స్వామిలు ఎన్నికయ్యారు.


కాంగ్రెస్ పార్టీ దర్పల్లి నూతన కార్యవర్గం

# దేశ సంపదను బడాబాబులకు దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం

**4వ జిల్లా మహాసభలో బికెఎంయు రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య**


మాట్లాడుతన్న కాంతయ్య

**సదాశివపేట, మే 25, ప్రభాతవార్త:** భారత దేశ సంపదను కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ బడాబాబులకు దోచిపెడుతోందని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్(బికెఎంయు) రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య ఆందోళన వ్యక్తం చేశారు. బికెఎంయు జిల్లా 4వ మహాసభలను జిల్లా కార్యదర్శి తాజుద్దీన్ అధ్యక్షతన సదాశివపేట పట్టణంలో నిర్వహించిన సమావేశానికి కాంతయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్దంగా ఉన్నా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సర్కార్ చర్చలు ఎందుకు జరపడం లేదని ప్రశ్నించారు. బిజెపి పెద్దలు రాజ్యాంగ భద్రత కోసం మాట్లాడటం విడ్డూరంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. పేదలను, కార్మికులను, కూలీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికొదిలేశాయని ఆందోళన వ్యక్తంచేశారు. పెత్తందారుకు, బడాబాబులకు కేంద్ర ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేస్తోందిన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రధాన మంత్రి మోడీ కార్పొరేట్ సంస్థలకు అంటగడుతూ దేశాన్ని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ దేశంగా మార్చే కుట్రలు కొనసాగుతున్నాయని విస్మయం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ఏఐటీయూసి మండల కార్యదర్శి శంకరప్ప, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు షఫీఆహ్మద్, పాడి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, బుజ్జమ్మ, పాండు, ముస్తఫా, రమేష్, అనసూజా, సాధిక్ అలీ పాల్గొన్నారు.


పూడిక తీత పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

### కోమటి చెరువు నాలాలో పూడిక తీత

**సిద్దిపేట అర్బన్, మే 25, ప్రభాతవార్త :** వచ్చే వానకాలంలో దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు ఆదివారం కోమటి చెరువు నాలాలో పూడికతీత పనులను మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, కమిషనర్ అశ్రిత్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదనే ఉద్దేశంతో కోమటిచెరువు నాలాలో పూడికతీత పనులు చేపట్టామన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్సాన్‌పల్లి రోడ్డు నాల వద్ద పూడికతీత,చెత్త తొలగింపు పనులను చేపట్టారు. నాలాలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, చెత్త చేదారాలను తొలిగించి ప్రజలకు ఇబ్బందులుపడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు వరద నీటితో ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు వివరించారు. నర్సాపూర్ చెరువు వరకు నాలాను హిటాచి సహాయంతో పూర్తిగా శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. సిద్దిపేట పట్టణంలో ఎవరికైనా వరద నీటితో ప్రమాదం ఉన్నట్లయితే మున్సిపల్ కార్యాలయంలో సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు వినోద్‌గౌడ్, అరవింద్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్‌గౌడ్, రాజు ఉన్నారు.

### నేటి నుంచి జీలుగ విత్తనాల పంపిణీ : ఎవో

**చౌటకూరు, మే 25, ప్రభాతవార్త:** మండలానికి జీలువ విత్తనాలు సరపరా అయ్యాయని, ఈ నెల 26వ తేదీన ఉదయం 8 గంటల నుంచి జీలుగ విత్తనాల పంపిణీని ప్రారంభిస్తామని మండల వ్యవసాయ అధికారి చైతన్య పేర్కొన్నారు. చౌటకూరులోని రైతువేదికలో, శివంపేట సొసైటీ కార్యాలయం, గంగోజీపేటలోని డిసిఎంఎస్‌లలో జీలుగ విత్తనాలు అందేస్తామన్నారు. 30 కిలలో జీలుగ విత్తనాల బస్తా 50శాతం సబ్సిడీ పోనూ 2138 రూపాయలు చెల్లింఇ అందుకోవాలని చైతన్య సూచించారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం ఆధార్‌కార్డు జిరాక్సు పత్రాలను అందచేసి విత్తనాలు అందుకోవాలని చైతన్య మండల రైతులకు సూచించారు.

**రాయపోల్‌లో...**

**రాయపోల్ మే 25 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రాలల్లో 50 క్వింటాళ్ల జిలుగు విత్తనాలు,20 క్వింటాళ్ల జనుము విత్తనాలుఅందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి నరేష్ తెలిపారు. రైతులు పట్టాదారు పాస్‌బుక్ జీరాక్స్,ఆధార్ కార్డ్ జీరాక్స్‌లతో 26వ తేది సోమవారం ఉదయం రాయపోల్ మండల కేంద్రంలో వ్యవసాయ అధిరారుల వద్ద అన్‌లైన్‌లో పర్మిట్ నెంబర్ తీసుకొని ఆగ్రో రైతు సేవ కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. 30 కిలోల జిలుగు సంచి సబ్సిడీపోగా రూ. 2137, అలాగే 40 కిలోల జనుము సంచి సబ్సిడీ పోగా రూ. 2510 చెల్లించి తీసుకేళ్లాలని తెలిపారు. రాయపోల్ మండలానికి 150 క్వింటాళ్ల విత్తనాలు రావాల్సింది ఉండగా మొదటి విడతగా 50 క్వింటాల్ జిలుగు,20 క్వింటాల్ జనుము విత్తనాలు వచ్చినట్లు రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్ తెలిపారు. మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

### కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆర్యనైజింగ్ సెక్రటరీగా అరవింద్


అరవింద్‌కు నియామకపత్రం అందజేసి సన్మానిస్తున్న దృశ్యం

**గజ్వేల్, మే 25 (ప్రభాతవార్త):** గజ్వేల్ ఏరియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు సిద్దిపేట జిల్లా అసోసియేషన్ ఈసి సభ్యునిగా గజ్వేల్ పట్టణానికి చెందిన బారు అరవింద్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా బారు అరవింద్ మాట్లాడుతూ జిల్లా అసోసియేషన్ ఈసి సభ్యునిగా, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికకు సహకరించిన గజ్వేల్ ఏరియా మెడికల్ అసోసియేషన్ నాయకులు తొడుపునూరి రాజన్న, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, పేర్ల దేవదాసు, జనగాం రాజన్న, సీత యాదగిరిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### 'మన్‌కీ బాత్'ను వీక్షించిన బిజెపి నేతలు


మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు

**గజ్వేల్, మే 25 (ప్రభాతవార్త):** ఆపరేషన్ సిందూర్ సమయంలో మన దళాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేశాయని, ప్రధానమంత్రి నరేంద్రమోడి చేస్తున్న పాలనను దేశ ప్రజలు మెచ్చుకున్నారని బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిరంలో ప్రధాని నరేంద్రమోడి 122వ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని 12వ వార్డు అధ్యక్షుడు నాయిని సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో వీక్షించారు. ఈ సందర్భంగా మనోహర్‌యాదవ్ మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో ఆపరేషన్ సిందూర్ కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల మధుసూదన్, కుడిక్యాల రాములు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్‌రెడ్డి, నత్తి శివకుమార్, నర్సింహ, మైస విజయ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి ప్రసాద్, కుంకుమ రాణి, భక్తమాల, స్వరాజ్యలక్ష్మి, అగుళ్ల రమేష్, రాజేశ్వర్, రోహిత్ పాల్గొన్నారు.

### వధువు వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**రామాయంపేట, మే 25, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం వెంకటాపూర్(ఆర్) గ్రామానికి చెందిన రాచపల్లి లక్ష్మీ దుర్గయ్య మనుమరాలు శ్రావణి వివాహం గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. వివాహానికి ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి హాజరై పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా వధువు తల్లిదండ్రులు అంతగిరి రేణుక కనకయ్య లు రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు పల్లి రాజు, ఎల్లం, సత్యనారాయణ, సురేష్ పాల్గొన్నారు.

### ప్రతిభ చాటిన విద్యార్థికి ట్యాబ్ బహూకరణ

**సిర్గాపూర్, మే 25, ప్రభాతవార్త:**

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్స రంలో రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించిన మండల పరిధిలోని చీమల్ పాడ్ గ్రామానికి చెందిన ఉప్పరి భీమన్న కుమార్తె ఉప్పరి నందినికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్‌శెట్కార్ ఆదివారం ప్రత్యేకంగా అభినం దించి ట్యాబ్‌ను బహూకరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివపాటిల్ మండల యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోఫి రహిమాన్, నాగల్‌గిద్ద మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంతోష్ పాటిల్, నాయకులు శివాజీ పాటిల్, మనోజ్ పాటిల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ దేవేందర్

## బోయిన్‌పల్లి మార్కెట్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలి : ఆనంద్ బాబు

**కంటోన్మెంట్, మే 25 ప్రభాతవార్త:** దేశంలో అతి పెద్ద వ్యవసాయ మార్కెట్‌గా ప్రసిద్ధిగాంచిన బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ ఆర్.ఆనంద్‌బాబుగౌడ్, వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్ ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. బోయిన్‌పల్లి మార్కెట్‌లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి సమస్యలు అస్తవ్యస్థంగా ఉన్నాయని, పాడైన కూరగాయలతో బయో గ్యాస్ ప్లాంట్‌ను పునరుద్ధరించడానికి నిధులు విడుదలచేయాలని ఆయన దృష్టికి తెచ్చారు. అందుకు మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

## కంటోన్మెంట్‌లో మౌలిక సదుపాయాల మెరుగుకు చర్యలు



పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న నామినేటెడ్ మెంబర్ నర్మద

**కంటోన్మెంట్, మే 25 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మదమల్లికార్జున్ తెలిపారు. 6వ వార్డు బావన కాలనీలో లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న పవర్ బోర్‌వెల్స్ నీటి సరఫర కోసం ఏర్పాటు చేసిన పైప్‌లైన్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్మద మాట్లాడుతూ బోర్‌వెల్స్ నుంచి మంచినీటిని గృహాలకు సరఫరా చేసేందుకు పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కలుషిత నీటి సమస్య, నూతన తాగునీటి పైప్‌లైన్ నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కంటోన్మెంట్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తనదృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే అవసరం : కొంతం దీపిక

**కంటోన్మెంట్, మే 25 ప్రభాతవార్త:** ఆత్మరక్షణకు, ఆరోగ్య పరిరక్షణకు కరాటే ఎంతో అవసరం అని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మోండా డివిజన్‌లో జివిఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ లో ఏర్పాటుచేసిన కరాటే శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహలక్ష్మి, సంగీత, అమృత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## 27న 'ఆటో ఆకలి కేకల మహాసభ'



అభివాదం తెలుపుతున్న ఆటో యూనియన్‌ల నాయకులు

**సైఫాబాద్, మే 25 ప్రభాతవార్త:** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న ఇందిరాపార్కు వద్ద 'ఆటో ఆకలి కేకల మహాసభ' నిర్వహిస్తున్నామని తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్స్ తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఎస్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య(బిఆర్‌టియు), జెఎసి చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, అధ్యక్షుడు మంద రవికుమార్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటోడ్రైవర్లకు జరుగుతున్న అన్యాయాలు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలుచేయాలని కోరుతూ ఆటోడ్రైవర్లలో చైతన్యం తీసుకురావడానికి గతనెల 25వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 'ఆటో రథయాత్ర' నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రథయాత్ర ఈ నెల 27వ తేదీ నాటికి ఇందిరాపార్కువద్ద ముగుస్తుందని, ఈ సందర్భంగా మహా సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథ కం వల్ల నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని, ఆటో డ్రైవర్లకు ఏడాదికి ఇస్తా మన్న రూ. 12 వేల చెల్లించాలని, ఇన్సూరెన్స్ మా జీవనాధారంకు ఉన్న రూ. 8 వేల బీమాను రూ. 1000 తగ్గించాలని, దురదృష్టవశాత్తు ఆటో డ్రైవర్ చనిపోతే 5 లక్షలు వచ్చేలా బీమా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ నాయకులు మహామద్ అబిబ్, ఆకుల వెంకటేశ్వర్లు, లింగం, శ్రీకాంత్ పుప్పాల పాల్గొన్నారు.

## దేహదారుఢ్యానికి క్రీడలు దోహదం: నర్సింహన్ కన్నన్

**కంటోన్మెంట్, మే 25, ప్రభాతవార్త:** క్రీడలు దేహదారుఢ్యానికి, ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని టీపిసిసి కార్యదర్శి నర్సింహన్ కన్నాన్ తెలిపారు.బొల్లారంలో నిర్వహించిన జిల్లా ఛాంపియన్‌షిప్ పోటీలను ఆదివారం టీపిసీసీ కార్యదర్శి డాక్టర్ నర్సింహన్ కన్నన్ ప్రారంభించారు. వెయిట్ లిఫ్టింగ్‌లో పాల్గొన్న విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నేతలు జి.అరవింద్, స్యామ్‌సన్ సూర్య కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సైఫాబాద్, మే 25ప్రభాతవార్త:** దీర్ఘకాలంగా పెండింగ్‌లోఉన్న జిహెచ్‌ఎంసి కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కారించాలని జిహెచ్‌ఎంసి మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆదివారం ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అదిల్ షరీఫ్, ప్రధాన కార్యదర్శులు ఆర్.డి.చంద్రశేఖర్, ఎం.రాజారెడ్డి నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జిహెచ్‌ఎంసి పనిచేస్తున్న క్లాస్-4 ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న బదిలీలను పరిష్కారించాలని, పదవి విరమణ తరువాత ఉద్యోగులకు, కార్మికులకు వచ్చే ప్రయోజనాలను తక్షణమే అందించాలని, శానిటరీ జవాన్ల బదిలీ అభ్యర్థనను పరిగణించాలని, జిహెచ్‌ఎంసి చుట్టు ప్రక్కల సర్కిల్స్‌లో పనిచేస్తున్న ఎన్‌ఎంఆర్‌ల సేవలను క్రమబద్ధీకరించాలని, జిహెచ్‌ఎంసిలో మేజారిటి వర్కర్స్ యూనియన్‌ను గుర్తించడానికి రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి కమిషనర్‌తో సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని సమస్యలను పరిష్కారిస్తామని వారికి హామీ ఇచ్చారు.



వేం నరేందర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున్న ఐఎన్‌టియుసి నేతలు

# జపాన్‌లో హైదరాబాద్ నృత్యకళాకారుల నాట్యవిన్యాసాలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్, విజయకుమార్, సుధామాల, రజిత్, బాలాజీశర్మ తదితర అతిథులు

**నాంపల్లి, మే 25 ప్రభాతవార్త :** హైదరాబాద్, హికోఎస్, జపాన్ నగరాల మధ్య ఆరు దశాబ్దాలుగా కొనసాగుతున్న అపూర్వ సాంస్కృతిక స్నేహ సంబంధానికి నిదర్శనంగా నగరానికి చెందిన పలువురు నృత్యకళాకారుల బృందం జపాన్ పర్యటనకు వెళుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని నవ్య నాటకసమితి, హైదరాబాద్ వైజ్‌మెన్ క్లబ్ సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారత్ బయోటెక్ గ్రూప్ ఆఫీసర్ తాడేపల్లి శ్రీనివాస్, విశిష్ట అతిథి తెలంగాణ రాష్ట్ర ఖజానా లెక్కలశాఖ ఉప సంచాలకురాలు జి.వసుంధర, ఆత్మీయ అతిథులు వేమరాజు విజయకుమార్, సుధామాల, ఆకుల రజిత్, కె.చక్రపాణి, మదుమతి, ఆర్.ఎస్.సుధారాణి, బి.వి.నారాయణరావు, హెచ్.హరనాథబాబు, బాలాజీశర్మ, సి.కృష్ణకన్నారావు తదితరులతో కలిసి ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించి వివరాలు విశదీకరించారు. మే 29 నుండి 10 రోజులపాటు జరపనున్న పర్యటనలో కళాకారులు నగోయా, ఉట్సునోమియా తదితర నగరాల్లో కూచిపూడి నృత్యప్రదర్శనలు కావిస్తారన్నారు. జి.వసుంధర మాట్లాడుతూ విదేశాల్లో సైతం భారతీయ శాస్త్రీయ సంగీత నృత్యరీతులకు అపూర్వ ఆదరణ లభించడం గర్వకారణమని, ప్రజల మధ్య సాంస్కృతిక మైత్రీ, స్నేహసంబంధాలు మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ నృత్యకళాకారులు కళారత్న మాధవీలత, రేణి శ్రీజిత్, బి.ఎస్.మేఖల అతిథుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.



బండ్లగూడ కార్పొరేషన్ కృష్ణారెడ్డి కాలనీలో షార్ట్ సర్క్యూట్‌తో విద్యుత్ స్తంభానికి ఎగిసి పడుతున్న మంటల దృశ్యం

## షార్ట్‌సర్క్యూట్‌తో విద్యుత్ స్థంభంపై ఎగిసిపడిన మంటలు

### - బుగ్గిపాలైన సీసీ కెమెరాలు

**నార్సింగి, మే 25 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ కృష్ణారెడ్డి కాలనీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ విద్యుత్ స్థంభంపై పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడ్డాయి. స్థానికులు భయాందోళనకు గురై విద్యుత్, అగ్నిమాపక శాఖలకు ఫోన్‌లు చేసి సమాచారం అందించారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే కరెంటు సరఫరాను నిలిపివేశారు. అగ్నిమాపక శాఖ అధికారులు త్వరగానే సంఘటనా స్థలానికి వచ్చి ఫైర్ ఇంజన్‌తో మంటలను ఆర్పివేసి పరిస్థితిని చక్కదిద్దారు. మంటలు ఎగిసి పడడంతో అవి ఎక్కడ తమ ఇళ్లకు వ్యాపిస్తాయోనని స్థానిక ప్రజలంతా భయపడిపోయారు. ఇంటర్‌నెట్ కేబుల్ వైర్లు పెద్ద సంఖ్యలో విద్యుత్ స్థంభాలకు ఉండటంతో మంటల వ్యాప్తి ఉధృతమయ్యిందని స్థానికులు తెలిపారు. కాలనీకి సంబంధించిన 4.సిసి కెమెరాలు, జంక్షన్‌బాక్స్, మీటర్ బాక్స్ మొత్తం రూ.35.వేల విలువ చేసే ఎలక్ట్రానిక్ సామగ్రి కాలి బూడిద అయ్యాయి. మంటలు ఇళ్ల వ్యాపించకుండా అధికారులు సకాలంలో స్పందించారని, దీని వలన మా ఇళ్లకు ఎలాంటి ప్రమాదం జరుగలేదని స్థానికులు పేర్కొన్నారు. పట్ట పగలు ఈ ప్రమాదం జరుగడం వలన తాము సకాలంలో గమనించి విద్యుత్, అగ్నిమాపక శాఖల అధికారులకు సమాచారం ఇచ్చామని, అదే రాత్రి వేళల్లో ఈ ప్రమాదం జరిగితే పెద్ద ఎత్తున ఆస్థి,ప్రాణ నష్టం సంభవించేదని స్థానికులు వాపోయారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కృష్ణారెడ్డి కాలనీ వాసులు పేర్కొంటున్నారు.

## పశువులను రవాణా చేసేటప్పుడు డాక్టర్ సర్టిఫికెట్ ఉండాలి

### ఎసిపి, ఇన్‌స్పెక్టర్

**సంజీవరెడ్డి నగర్, మే 25 ప్రభాతవార్త:** సనత్ నగర్‌లోని బబ్బుగూడ పశువుల మార్కెట్‌లో పశువుల వ్యాపారులతో సమావేశం నిర్వహించిన బాలనగర్ ఏసిపి పి.నరేశ్‌రెడ్డి, సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మార్కెట్ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ నుండి పశువులను రవాణా చేసేందుకు తగిన డాక్టర్ సర్టిఫికెట్, కొనుగోలు రసీద్ వెంట పెట్టుకొని రవాణా చేయాలని బాలానగర్ ఏసిపి ఈ సందర్భంగా వారు చట్టపరమైన పరిణామాలు, లా అండ్ ఆర్డర్ సమస్యలు, పశువులను రవాణా చేసే టప్పుడు తీసుకోవాలిసిన జాగ్రత్తలు, వ్యర్థాల నిర్వాహన మొదలైన వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైసస్ చైర్మన్ దశరత్, డైరెక్టర్లు, సెక్రటరీ, వెటర్నిటీ డాక్టర్, వ్యాపారులు, సుమారు యాభై మంది హాజరైయ్యారు.

## జీవో 64ను తక్షణమే రద్దు చేయాలి

### మాడె పాపారావు

**ముషీరాబాద్, మే 25, ప్రభాతవార్త:** జీవో నెంబర్ 64ను తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ గిరిజన హాస్టల్స్ మరియు ఆశ్రమ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు మాడె పాపారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి లేఖ రాసిన అసోసియేషన్ నేతలు ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ హాస్టల్స్ మరియు ఆశ్రమ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్లు మరియు కాంటిజెంట్ వర్కర్లుగా విధులు నిర్వహిస్తూ జిల్లా కలెక్టర్ గెజిటెడ్ ప్రకారం వేతనాలు తీసుకుంటూ ఉన్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 64 జీవో ప్రకారం వేతనాలు ఇవ్వమని ఆదేశాలు ఇవ్వటంతో మాకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే జీవో 64ను రద్దు చేసి, జిల్లా కలెక్టర్ గెజిట్ జీవో ప్రకారమే వేతనాలు చెల్లించాలని, లేనిపక్షం జూన్ 18వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలోని గిరిజన సంక్షేమ హాస్టల్స్‌లో మరియు పాఠశాలలో పనిచేసే డైలీ వేజ్ వర్కర్స్ అందరం సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించి, తక్షణమే మా న్యాయమైన సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



బుర్ర సాయి మాధవ్‌కు డాక్టర్ ఎన్ టి రామారావు కళా సాహితీ జాతీయ పురస్కారం ప్రదానం చేసిన దృశ్యం

## సినీ సంభాషణా రచనలో అగ్రగణ్యుడు బుర్ర సాయిమాధవ్

### -మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలాచారి

**చిక్కడపల్లి, మే 25 ప్రభాతవార్త:** సమయం లేదు మిత్రమా, రావటం లేటైనా రావడం పక్కా, రణమా శరణమా వంటి డైలాగులు గుర్తుండేలా రాసిన బుర్ర సాయి మాధవ్ సినీ సంభాషణా రచనలో అగ్రగణ్యుడు అని కేంద్ర పూర్వ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక కళారవీందం సాంస్కృతిక సంస్థ నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ సినీ రచయిత బుర్ర సాయి మాధవ్ కు డాక్టర్ ఎన్ టి రామారావు కళా సాహితీ జాతీయ పురస్కార ప్రదానోత్సవ సభ ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి పురస్కారం బహుకరించి మాట్లాడారు ఎన్ టి రామారావు వల్లనే తాము రాజకీయాలలోకి వచ్చామని తెలిపారు తెలుగు దేశం క్రమశిక్షణ కల పార్టీ అన్నారు. ఎన్ టి ఆర్ పేరిట అవార్డ్ అందుకున్న సాయి మాధవ్ ఎన్‌టిఆర్ జీవిత చరిత్ర కథా నాయకుడు,మహా నాయకుడు ,గోపాల గోపాల, కంచ, మహా నటి వంటి సినిమాలు కు రచన చేశారని గుర్తు చేశారు. డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ ఎన్‌టిఆర్ మంచి నటుడు మాత్రమే కాక మహా దర్శకుడు అని, ఇది ఆయన దర్శకత్వం వహించిన కృష్ణ పాండవీయం నిరూపిస్తుందని వివరించారు. వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు మాట్లాడుతూ విఖ్యాత రంగస్థల నటుడు బుర్ర సుబ్రహ్మణ్య శాస్త్రి కుమారుడిగా సాయి మాధవ్ తండ్రి పేరు నిలుపుతున్నారని చెప్పారు. అర్హులకు సత్కారాలు సాంస్కృతిక సంస్థ లకు అందాన్నీ ఇస్తాయి అని చెప్పారు. సాయి మాధవ్ ధన్యవాదాలు తెలుపుతూ ఎన్‌టిఆర్ తన ఆరాధ్య దైవమన్నారు. ఆయన స్వరూపం ఎవరికి లేదన్నారు. సంస్థ నిర్వాహకుడు రామ్ కుమార్ స్వాగతం పలికిన సభలో సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు తొలుత గాయకుడు రామ్ కుమార్ అఖిల రామ లక్ష్మి భార్గవి నాగ రాజు శ్యామ్ సుందర్ కశ్యప్ ఆర్తి తదితరులు ఎన్ టి ఆర్ సినిమా లో పాటలు మధురం గా గానం చేశారు.

## రహదారిని ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్, మే 25,ప్రభాతవార్త:** దేవరయంజాల్ కండ్లకోయ ప్రాంతంలో ప్రజారహదారిని కబ్జాచేస్తూ ప్రశిస్తున్నవారిపై దౌర్జన్యాలు, రాళ్ల దాడులు దిగుతున్న వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డిని దేవరయంజాల్ కండ్లకోయ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయాగ్రామస్తులు రతన్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, సంధ్య మాట్లాడారు. దేవర యమాల్ గ్రామ శివార్లలోని భూములకు వెళ్లే పబ్లిక్ రోడ్డును నర్సింహారెడ్డి, కార్తీక్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి అనే వ్యక్తులు తమదిగా చెప్పుకుంటూ అటుగా వెళ్లేఇతర గ్రామస్తులు పోనీయకుండా దౌర్జన్యానికి పాల్పడుతున్నారన్నారు. వీరిపై ఇప్పటికి నాలుగు ఎఫ్ఐఆరు నమోదైనప్పటికీ, పోలీసులు, స్థానిక మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. తమ ఫిర్యాదుతో గత ఏప్రిల్ 30న హైడ్రా అధికారులు వచ్చి రోడ్డును పునరుద్ధరించినా ఆతర్వాత వారి అనుచరులతో కలిసి మరోసారి రోడ్డును లోతుగా తవ్వి మూసివేయడంతోపాటు కాల్వ నీళ్ల వదిలి గందరగోళం సృష్టించారన్నారు. దీనిపై ఎవరైనా ప్రశ్నిస్తే అశ్లీలంగా తిడుతూ దాడులు చేస్తూ, రాళ్లతో కొడుతు గాయపరచే ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో మున్సిపల్ కమీషనర్ అడ్డుకోవడంతోనూ వారిపై ఎస్సి,ఎస్టీ కేసు నమోదైందని తెలి పారు. ప్రజా రహదారిని ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని వారిని అరెస్ట్ చేయాలని అలాగే వెంటనే రోడ్డును పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.



వివరాలు వెల్లడిస్తున్న గ్రామస్తులు

## ఆకట్టుకున్న నీలమేఘశ్యామ నృత్యరూపకం

**రవీంద్రభారతి, మే 25 ప్రభాతవార్త :** ప్రముఖ కూచిపూడి నృత్యకళా సంస్థ సుమధుర ఆర్ట్స్ ఆకాడమీ ఆధ్వర్యంలో గురు శ్రావ్య మానస నిర్వహణలో అంగరంగ వైభవం, నేత్రపర్వంగా ప్రదర్శింపబడిన నీలమేఘశ్యామ కూచిపూడి నృత్యరూపకం విచ్చేసిన అశేష కళాప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. గురువు మానస నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు ఉత్సవంలో భాగంగా సుమారు 200మంది విద్యార్థులచే జనరంజకంగా ప్రదర్శింపబడిన ఈ నృత్యరూపకంలో శ్రీకృష్ణ భగవానుని లీలామృతంలోని పలు ముఖ్యఘట్టాలు ప్రధానంగా గురువు శ్రావ్యమానస భోగిరెడ్డి శిష్యబృందంతో అద్భుతంగా రూపకల్పన చేయడం విశేషం.ప్రదర్శనలో ప్రతీఘట్టం సవివరంగా అభినయం కావించి కళాకారులు ప్రశంసలందుకున్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ సినీనటుడు శ్రీనివాస్ భోగిరెడ్డి, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి.కిషన్‌రావు, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ ఎండి డా. లక్ష్మి, గురువు శ్రవ్యమానస తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రదర్శనను ప్రారంభించారు. చివరిగా సంస్థ తరపున శ్రావ్య మానస అతిథులను ఘనంగా సత్కరించి శిష్యులకు శుభాశీస్సులందజేశారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కంటోన్మెంట్, మే 25 ప్రభాతవార్త:** పేదల సంక్షేమానికి సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత చిర్రబోయిన సంతోష్ యాదవ్ తెలిపారు. కంటోన్మెంట్ మోండా డివిజన్ కోనేరు వీధిలో నివాసం ఉంటున్న జట్టు నవీన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ సహకారంతో మంజూరైన 2.50 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని నవీన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంతోష్, వెంకట్ రాజు, మల్లేశ్, దేవేందర్, బాల్‌రాజ్,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైల్ నిలయం అంబేద్కర్ నగర్ అధ్యక్షుడిగా నర్సింగ్‌రావ్

**కంటోన్మెంట్, మే 25 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ మోండా డివిజన్‌లోని రైల్ నిలయం అంబేద్కర్‌నగర్ ఎస్సీ యువజన విభాగం అధ్యక్షుడిగా పొన్నగంట నర్సింగ్‌రావ్ ఎన్నికైయ్యారు. ఆదివారం అధ్యక్ష పదవి కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించగా అధ్యక్ష పదవి కోసం పి.నర్సింగరావ్, కంసాని బాబు పోటీపడగా నర్సింగ్‌రావ్‌కు 123, కె.బాబుకు 47 ఓట్లు రాగా, 75 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఉపాధ్యక్షులుగా కొంకటి బాబు, కంసాని బాబు, ప్రధాన కార్యదర్శిగా దుద్దెడ ఆశీర్వాదం, సంయుక్త కార్యదర్శులుగా మన్నె రవికుమార్, రాపర్థి శివకుమార్ (జూలు), కోశాధికారిగా మోతె ప్రశాంత్,ఉప కోశాధికారిగా గుర్రపు అశోక్, క్రీడల కార్యదర్శిగా ఎం.శ్రీకాంత్ ఎన్నికైనట్లు ఛీఫ్ అడ్వైజర్ ఇప్పల రాములు తెలిపారు. ఈ సందర్భంగా మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు నూతన అధ్యక్షుడు నర్సింగ్‌రావ్‌కు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

## దైవ నామస్మరణతో మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే

**జగద్గిరిగుట్ట, మే 25, ప్రభాతవార్త :** దైవ నామ స్మరణతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ రింగ్ బస్తీలోని శ్రీ పాతాలేశ్వర్ హనుమాన్ దేవాలయం నందు నిర్వహించిన "హరే రామ హరే కృష్ణ" జప కార్యక్రమానికి బిఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణుయాదవ్, నాయకులు మెట్ల శ్రీను, జైహింద్, ముంతాజ్, పాతాలేశ్వర్ హనుమాన్ దేవాలయం కమిటీ సభ్యులు నందుగుప్తా, జితేందర్‌పటేల్, సురేంద్ర యాదవ్, రాజ్‌కుమార్, రాజుపటేల్ పాల్గొన్నారు.

## ప్రణాళికబద్ధంగా కాలనీల అభివృద్ధి

### ఎమ్మెల్యే వివేకానంద్

**జీడిమెట్ల, మే 25, ప్రభాతవార్త :** ప్రణాళిక బద్దంగా, ప్రాధాన్యత క్రమంలో కాలనీల అభివృద్ధిపరుస్తామని బిఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 125 గాజులరామారం డివిజన్ "వీనస్ రాక్స్ హైట్స్" నందు దాదాపు 36.80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో మౌలిక వసతులను కల్పించామని, రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలను ప్రణాళిక బద్దంగా, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చెట్ల వెంకటేష్, తెలంగాణ సాయి, చిన్నా చౌదరి, సమ్మయ్య యాదవ్, బాబీ చౌదరి, దూలప్ప, శివా నాయక్, జునైద్, ఆసిఫ్, ప్రసాద్, వీనస్ రాక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీసీ. వేమా రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళీధర్ రెడ్డి, సలహాదారులు శివరాం ప్రసాద్, శంకర్ రెడ్డి, మధు, సంయుక్త కార్యదర్శి బాల నాగ దుర్గా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ ద్రావిడ సంఘం నూతన కార్యవర్గం

**చిక్కడపల్లి, మే 25 ప్రభాతవార్త:** చిక్కడపల్లిలోని ప్రతిష్టాత్మకమైన కోనసీమ ద్రావిడ సంఘం 95వ వార్షిక మహాసభలు (దాతృత్వ సంఘం) ఆదివారం సంఘం ఆవరణలో ప్రారంభమయ్యాయి. మహాసభలను పురస్కరించుకుని సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గం అధ్యక్ష,కార్యదర్శులుగా వడ్లమాని బాలామణ, ఆదిభట్ల కామేశ్వర రావు, సహ కార్యదర్శిగా బండి శ్రీనివాస్ ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనకార్యవర్గం మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను విస్తరించడంతో పాటు సామాజాభ్యుదయం కోసం తమ సంఘం ముందుంటుందన్నారు. ప్రస్తుతం సంఘం ఆవరణలో ఉన్న వివాహాలకు సంబంధించిన భవనాన్ని పూర్తిగా ఏసీగా మార్పు చేస్తామన్నారు.



కోనసీమ ద్రావిడ సంఘం ఏర్పాటు అయిన దృశ్యం

# పేదల సొంతింటి కలను నెరవేర్చిన మహానేత కెసిఆర్

### బిఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే వివేకానంద



ఆత్మీయ సమ్మేళనలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద

**జీడిమెట్ల, మే 25, ప్రభాతవార్త :** పేదల సొం తింటి కలను నెరవేర్చిన మనసున్న మహానేత కేసీఆర్ అని బిఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. ఆదివారం 125 కైసర్‌నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద 2బిహెచ్‌కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాణాసంచా కాలుస్తూ, గజామలతో ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలుకుతూ పండుగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించారు. అనం తరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన మనసున్న మహానేత, పేదల పక్షపాతి, బిఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అని అన్నారు. దాదాపు 50,60 లక్షల విలువగల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు బేధాభిప్రా యాలు వీడి ఒక్కతాటిపై ఉండి సమస్యలు లేని సముదాయంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను ఆదర్శవంతమైన సముదాయంగా నిల పాలన్నారు.

2 బి.హెచ్.కే ఇళ్ల సముదాయాలలో నెలకొని ఉన్న సమస్యలను ఇప్పటికే పరిష్క రించామని, రానున్న రోజుల్లోనూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్‌యాదవ్, బిఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్య క్షులు విజయ్‌రాంరెడ్డి, నాయకులు అడ్వకేట్ కమ లాకర్, నవాబ్‌భాయ్, తెలంగాణ సాయి, సమ్మయ్య యాదవ్, చెట్ల వెంకటేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబా, మహేష్, శివ నాయక్, నవీన్, ఆసిఫ్, ప్రసాద్, మహిళా నాయకురాలు మామి, 2బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సాదుల వేణు, సల హాదారులు ఎస్.కె.సాజిద్, ఉపాధ్యక్షులు ఎం.డి. అతిక్ రెహామాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.వలీ, కోశాధికారి బింగి యాదగిరి, ఖాసీం, పి.వి.రావు, మనోహర్, శంకర్‌గౌడ్, ఎండి. షాబాద్, హర్ష, కృష్ణ, హిరణ్యకుమార్, ప్రసాద్, నర్సింగ్‌రావు, రజాక్, బాబు రెడ్డి, ఎండి. అంజాద్ ఖాన్, వంశీ, సత్యా రావు, ప్రమీల, లక్ష్మి, శ్రీనివాస్, బ్రహ్మానాయుడు, లోకేష్, కృష్ణ రాజ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ వివాహానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం

**పటాన్‌చెరు, మే 25, ప్రభాతవార్త:** అన్నా అంటే నేనున్నా అంటూ నిరుపేద మహిళ వివాహానికి అండగా నిలిచారు పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటి నిలుస్తూ..ఎప్పటికప్పుడు తన దాతృత్వాన్ని చాటుకుంటూ మనసున్న మహారాజుగా ప్రజల గుండెల్లో నిలుస్తున్నారు ఎమ్మెల్యే జిఎంఆర్. తాజాగా.. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన వాటర్ వర్క్స ఉద్యోగి మాణిక్యం ఇటీవల మృతి చెందారు. ఆయన కుమార్తె వివాహం నిశ్చయం కావడంతో. ఆదివారం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు పెళ్లి పత్రికను అందించారు. మాణిక్యంతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్.. వివాహానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించి గొప్ప మనసు చాటుకున్నారు. భవిష్యత్తులోనూ వారి కుటుంబానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మాజీ ఎంపీటీసీ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## 'చేతివృత్తుల ఆధునీకీకరణ-ప్రత్యామ్నాయం' పుస్తకం ఆవిష్కరణ

**సైఫాబాద్, మే 25 ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల సాధికారత సంస్థ (బిసిసిఇ) ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'చేతివృత్తుల ఆధునీకీకరణ-ప్రత్యామ్నాయం' అనే పుస్తకాన్ని రాజ్యసభ మాజీ సభ్యుడు, బిసిసిఇ చైర్మన్ తూళ్ళ దేవేందర్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి.ఈశ్వరయ్య, విశ్రాంత ఆచార్యులు ఇనుకొండ తిరుమలి, కె.మురళీమనోహర్ తదితరులు ప్రసంగించగా, ఈ సభకు సీనియర్ జర్నలిస్టు, రచయిత ఇంద్రవెల్లి రమేష్ అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సాధికారత సంస్థ దేశంలో ఎక్కడ లేని విధంగా ఇక్కడ స్థాపించబడటం జరిగిందన్నారు. దేశంలో బిసిలు సాంప్రదాయ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారని, కాని ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో మాత్రం ఎంతో వెనుకబడి ఉన్నారని వారు విచారం వ్యక్తం చేశారు. దేశంలో బిసిలు 50 శాతంకుపైగా ఉన్నప్పటికి తగిన భాగస్వామ్యం రాజ్యాంగ వ్యవస్థలో లేదన్నారు. బిసిలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.

## చెరువు తూము వద్ద వ్యర్థాలు తొలగించాలి



లక్ష్మీనారాయణ చెరువు తూము వద్ద పేరుకుపోయిన వ్యర్థాలు

**ఘట్‌కేసర్, మే24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని లక్ష్మీనారాయణచెరువుతూముమువద్ద పేరుకుపోయినచెత్తవ్యర్థాలను తొలగించాలని రైతులు కోరుతున్నారు. చెరువు తూము నుంచి వెళ్లే నీరుతో ఆయకట్టు కింద వందల ఎకరాలలో వరి, గడ్డి పొలాలు సాగుచేస్తున్నారు. వినాయక నిమజ్జనం న చదర్భంగా చెరువులో పెద్దసంఖ్యలో విగ్రహాలను నిమజ్జనం చేస్తుంటారు.విగ్రహాలద్వారా చెరువు నీరు కలుషితం అవుతుండగా విగ్రహాలతయారీలోవినియోగించే వెదురు కర్రలు, కొబ్బరిపీచు,ప్లాస్టిక్‌వ్యర్థాలుచెరువులో కలిసి తూము వద్దకు కొట్టుకు వస్తున్నాయి. దీంతో తూము వద్ద నీరు బయటకు వెళ్లడానికి వ్యర్థాలు అడ్డంగా మారాయి. తూము నుంచి నీరు సక్రమంగా ఆయకట్టుకు వెళ్లకపోవడంతో వివరన ఉన్న పంట పొలాలకు నీరు అందడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు. వినాయక నిమజ్జనం కార్యక్రమం పూర్తయిన తర్వాత అధికారులు చెరువులో వ్యర్థాలు తొలగించే పనులు చేపట్టకపోవడంతో ప్లాస్టిక్, చెత్త, ఫ్యాన్సరావ్‌ప్యారిస్, ఇతర రసాయనంతో చెరువులోని నీరంతా విషతుల్యంగా మారుతున్నది. తూము వద్ద మరమ్మత్తు పనులు, చెత్తను తొలగించే పనులు చేయాల్సిన ఇరిగేషన్ అధికారులు ఇటువైపు రావడం లేదని స్థానికులు అంటున్నారు.

## రంగనాయకస్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి



:రవీందర్ యాదవ్‌ను ఆశీర్వదిస్తున్న ఆలయ పూజారి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే25:** మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలోని శ్రీగోదా రంగనాయక స్వామి దేవాలయంలో బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి ఆదివారం ప్రత్యేక పూజలుచేయగా,అర్చకులుకేశవచారిఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగనాయక స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికితనవంతుగాసహాయ సహకారాలు అందించడానికి ముందుంటానని అన్నారు. ఆయనవెంటమాజీమున్సిపల్‌వైస్ చైర్మన్ నటరాజ్,మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, స్థానిక నాయకులు బుగ్గకృష్ణ, రాము, బాలరాజు,శ్రీను, గురు, నరేష్, అశోక్, నవీన్, కిరణ్, ఉన్నారు.

## మంచి వైద్యం ఏర్పాటు చేస్తాం

**చీప్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి**



**పెద్దేముల్, మే25, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం నర్సాపూర్ గ్రామానికిచెందినకిరన్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆపరేషన్ చేయించుకున్నాడు. ఆదివారంప్రభుత్వ చీప్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి నర్సాపూర్ గ్రామానికి వెళ్ళిపరామర్శించారు. ఆయన ఆరోగ్యపరిస్థితిని తెలుసుకున్నారు .మహేందర్‌రెడ్డి మాట్లాడుతూఅవసరమైతే మరింత మంచి వైద్యం ఏర్పాటు చేస్తామని అన్నారు.అధైర్యపడొద్దనిఅండగా తానుంటానని భరోసాకల్పించారు.ఆయనవెంట మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పి.బలవంతురెడ్డి, డివై నర్సిములు, బీర్కుట్ రఘు ఉన్నారు.

## విశ్వశాంతియాగము..అన్నప్రసాదం



**ఘట్‌కేసర్, మే25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి దేవాలయంలో ఆదివారం 7వ విశ్వశాంతియాగముఘనంగా నిర్వహించారు. మాసశివరాత్రి సందర్భంగా అర్చకులు శ్యామ్‌కుమార్, మహేశ్‌కుమార్‌ల మంత్రోచ్చారణాల మధ్య విశ్వశాంతి యాగము నిర్వహించారు. లోకకణ్యార్థం ప్రతి నెలా విశ్వశాంతి యాగము నిర్వహిస్తున్నామని దాతలు సహకరించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్, కంట్లం శివకుమార్‌లు కోరారు. ఈసందర్భంగా కొండల సువర్ణ వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలోభక్తులకుఅన్నప్రసాద వితరణ చేశారు. భకు _లు అధిక సంఖ్యలోవచ్చి ఆలయంలో మల్లిఖార్జునస్వామి, భ్రమరాంబికాదేవి అమ్మవార్లనుదర్శించుకొనిప్రత్యేకపూజలుచేసిన అనంతరం అన్న పసాదాన్ని స్వీకరించారు.

## ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు



**ఘట్‌కేసర్, మే25, ప్రభాతవార్త:** మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న పాకం యాదగిరికి మిత్రులు రూ.57 వేలు అందించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థి యాదగిరికి కిడ్నీలు దెబ్బతిని డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఆదివారం యాదగిరితో చదువుకున్నమిత్రులుకలిసి రూ.57,000లు ఆర్థికసాయంగా అందజేశారు. డయాలసిస్ చికిత్స ద్వారా యాదగిరి ఆరోగ్యం బాగుపడాలని వారు ఆకాక్షించారు.

# ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంతింటి కల

**కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి**



లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్న శ్రీకాంత్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే25 :** ఇందిరమ్మ రాజ్యం వచ్చాక గ్రామాల్లో పేదల సొంతింటి కలలు నెరవేరుతున్నాయని మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాలకు ఆయన లబ్ధిదారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రొసీడింగ్స్‌ను అందజేశారుస్థానికఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో మొదటి విడతలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశామని, విడతల వారీగా అర్హులందరికీ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అర్జున్, నాయకులు పట్లెల మాధవి, ఎర్రోళ్ల సునీత, రంగంపల్లి సురేష్ గౌడ్, హరికృష్ణ యాదవ్, కొనింటి సాయిలు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగంపల్లి రమేష్ గౌడ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ వట్టెల మల్లేష్ యాదవ్, ఎర్రోళ్ల అశోక్, గోదరమేష్ యాదవ్, చీపి గణేష్ యాదవ్, మంగలి మల్లేష్, శంకరయ్య, కమ్మరి రవి, రంగంపల్లి మల్లేష్ గౌడ్, మహదేవ్, కటిక గణేష్, గ్రామస్థులు పాపయ్య, ప్రతాప్ రెడ్డి, దాదిమియా, మంగలి రాంచంద్రయ్య, బస్తాపురం అంజయ్య, గోద యాదయ్య, ఎర్రోళ్ల లక్ష్మయ్య, డీలర్ బుచ్చయ్య, బక్కని శ్రీను, బి.నర్సింలు, మద్దూరి రాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు భూమిపూజతో పాటు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వాడ్యాల నర్సింహ్మా రెడ్డి, అనిమి చిన్న శివరాజ్ గౌడ్, జాంగారి రవి, కటికెట మంగమ్మ, తిరుపతి యాదవ్, పాత్లావత్ లక్ష్మీ, రఘు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వాడ్యాలశ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, అనిమి గణేష్ గౌడ్, చాకలి కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాంగారి నర్సింహులు,ముకుంద గౌడ్, తుప్పరి శేఖర్,పాల్గొన్నారు.

## మండలంలో కురుస్తున్న వర్షం

**జిల్లెడుచౌదరిగూడ, మే,25,ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలంలో రెండురోజులుగాకుస్తున్న వర్షానికి వాతవరణం మొత్తం చల్లబడిపోయింది. మండలంలో శనివారం సాయంత్రం నుంచి వర్షం కురుస్తుంది. దీంతో పొలాలు మొత్తం వర్షపునీరుతో నిండి పోయాయి. భూములు చదును చేసుకునేందుకు ఇది మంచి అవకాశమని రైతులు అంటున్నారు. అయితే అక్కడక్కడఉన్నమామిడి కాయలు వర్షానికి రాలిపోతున్నాయని, ప్రభుత్వం స్పందించి మామిడిరైతులకుఆదుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

## హెడ్ కానిస్టేబుల్ విజయ్ సేవలు మరువలేం

**నందిగామ మే 25 ప్రభాతవార్త:** విధి నిర్వహణలో అకాలంగా మృతి చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ విజయ్‌కుమార్ నందిగామకు చేసిన సేవలు మరువలేమని పలువురు రాజకీయ ప్రముఖులు విచారం వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన పనిని చేసి పెట్టడంలో సిద్ధహస్తుడిగా పేరు తెచ్చుకొని ఉన్నతాధికారుల మెప్పు పొందిన విజయ్ కుమార్ ట్రాఫిక్ నియంత్రిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధకరమన్నారు. అందరితో స్నేహంగా ఉంటూ ఫ్రెండ్లీ పోలీసు గా ప్రశంసలు పొందారు. కరోనా విపత్కర సమయంలో తన ప్రాణాలు సైతం లెక్కచేయక తెగించి ప్రజలకు సేవలు అందించారు. పోలీస్ స్టేషన్ నిర్మాణంలో అహర్నిశలు శ్రమించారు. మంచి భవిష్యత్తు ఉన్న విజయ్ కుమార్ ఇక లేడనే చేదు నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. విటీ ఎం విఠల్, నందిగామ మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, బి చంద్రపాల్ రెడ్డి, మండల సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేతలు పసుల బుచ్చయ్య,మంకాలశ్రీశైలం, విక్టరీస్పోర్ట్స్ క్లబ్ మేనేజర్ బి కృష్ణ యాదవ్‌లు సంతావంవ్యక్తంచేస్తూ, కుటుంబసభ్యలకుప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## భక్తి భావంతో మానసిక ప్రశాంతత

**షాబాద్, మే 25, ప్రభాతవార్త:** మానవుడు భక్తి భావాన్ని కలిగి ఉంటే మానసికంగా ప్రశాంతతను పొందుతాడని గ్రంథాలయాల సంస్థ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం షాబాద్ మండలంలోని ఆస్పల్లిగూడ గ్రామంలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాలలో ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, సతీమణి శ్రీమతి ఎలుగంటి కవితా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుఅనంతరం బీరప్ప ఉత్సవాల ఖర్చులునిమిత్తం ఆలయ కమిటీ సభ్యులకు రూ 51,000/ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలుగంటి ప్రతాప్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మేడ్చల్, మే 25. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీలోని అత్వెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006=07వ సంతవ్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. 18 సంవత్సరాల తర్వాత కలిసి వారు ఈ సందర్భంగా వారు ఆప్యాయంగా పలుకరించుకుని తమ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

# ఆరోగ్య భద్రతకు ఆయుష్మాన్ కార్డులు

**- బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఏ.వి.ఆర్ మూర్తి**

**చిక్కడపల్లి, మే 25 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండడం కోసం అవసరమైన పరిస్థితుల్లో విశేషమైన వైద్య సేవలు అందుకోవడం కోసం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డు ఎంతో ఉపయుక్తమైనదని దీనివలన సాధారణ పౌరులు ఉత్తమమైన వైద్య సేవలు అందుకోవడం సులభతరం అవుతుందని బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఏ.వి.ఆర్ మూర్తి అన్నారు. ఆదివారం కమలానగర్, రామాలయం ప్రాంగణంలో బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ కార్డున్ ప్రతి ఒక్క బ్రాహ్మణుడు డౌన్లోడ్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని, అందుకోసం బ్రాహ్మణ ఐక్యవేదిక ప్రత్యేకంగా ఈ కార్డులను డౌన్లోడ్ చేసి ఉచితంగా అందిస్తోందని, అందులో భాగంగానే ఆదివారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. దాదాపు 150 మంది పైగా పాల్గొని కార్డు పొందారు, ఈ కార్డు ద్వారా దేశంలోని వివిధ కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సను పొందే అవకాశం ఉందని, ఐదు లక్షల వరకు వైద్య ఖర్చులకు ఈ కార్డు ఉపకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి సోమేశ్వరులు, కార్యవర్గ సభ్యులు వి. మోహనా చార్య, వి. సరళ, పోపూరి శ్రీనివాస్, ఏ. విజయభాస్కర్, ఏక శిరీష, శ్రీమతి పి అనిత, ఎస్ ఎస్ ఎన్ శర్మ, వేమూరి ఆనంద్,డి మురళి, ఎస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సమాజ నిర్మాణానికి బాలసాహిత్యం ఆవశ్యం

**నాంపల్లి, మే 25 ప్రభాతవార్త :** సమాజానికి ఉత్తమ పౌరులను అందించేందుకు, ఉత్తమ సమాజ నిర్మాణానికి బాలసాహిత్యం ఆవశ్యకత ఎంతో ఉందని ప్రముఖ వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ సార్వసత పరిషత్తు ఆధ్వర్యంలో శాంతా వసంతా ట్రస్టు సౌజన్యంతో బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో వైభవంగా నిర్వహించిన కోదూరు శాంతమ్మ స్మారక బాలసాహిత్య సమ్మేళనం ఉత్సాహభరితంగా సాగింది. తమ అత్యుత్తమ రచనలతో బాలసాహిత్యానికి పునాదులు వేస్తున్న రచయితలు, రచయిత్రులు, అలనాటి చందమామ నుండి నేటి బాలల పత్రికలలో రచనలు ప్రచురిస్తున్న సీనియర్ బాల సాహితీవేత్తలు, పాఠశాలలో విద్యార్థులకు భాష, సాహిత్యం పట్ల అభిరుచి కలిగించి వారి రచనలను వెలుగులోకి తెచ్చేందుకు కృషిచేస్తున్న ఉపాధ్యాయులతో పరిషత్తు ప్రాంగణం కిక్కిరిసిపోవడం విశేషం. సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన ఈరోజంతా సాగిన సమ్మేళనంలో ఉభయ తెలుగురాష్ట్రాల నుండి 150మంది ప్రతినిధులు, 65మంది వక్తలు పాల్గొన్నారు. బాలసాహిత్యంలో నూతననత్వ అవశ్యకత, పాఠశాలల్లో బాలసాహిత్యం-ఉపాధ్యాయులు, బాలసాహిత్య వికాసం రచయిత్రుల కృషి, బాలసాహిత్యం విస్తృతి మొదలైన సదస్సుల్లో మారుతున్న కాలానుగుణంగా బాలసాహిత్యంలో రావాల్సిన మార్పులపై సంపూర్ణ చర్చ జరిపారు. సమ్మేళన సమాపనోత్సవానికి శాంతా వసంతా ట్రస్టు అధినేత పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బాలసాహిత్యరంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన బాలసాహితీవేత్తలు, ఉపాధ్యాయులను రెండున్నవేల నగదు, శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించి ప్రసంగించారు. ప్రతీఒక్కరికి చిన్నతనంలో తల్లి చెప్పిన కథలు తదనంతర జీవితంలో ఎంతో ప్రభావం కలిగిస్తాయని, బాల్యదశలో భాషపైన అభిమానం, సాహిత్యాభిరుచి పెంపొందిస్తే భవిష్యత్తులో ఉత్తమ రచయితలు, ఉత్తమ పౌరులుగా తయారయ్యేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. డా. కె.వి.రమణాచారి బాలసాహిత్యం ఎంతో వైవిధ్యభరితంగా విస్తరించిందో మనందరికీ తెలుసని, మన తెలుగులో బాలసాహిత్యంలో వైవిధ్య రచనలను అందించలేకునామని, బాలసాహిత్య రచయితలుగా మనం దీనిగురించి ప్రశ్నించుకోవాల్సి ఉందని, కొన్ని మూలరచనలకే పరిమితం కాకుండా ఇలాంటి సమావేశాల ద్వారా స్ఫూర్తిని పొందాల్సిన అవసరముందని సందేశంలో పేర్కొన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య స్వాగతోపన్యాసం కావించగా ప్రముఖ బాలసాహితీవేత్తలు గరిపెల్లి అశోక్, డా. పత్తిపాక మోహన్, డా. వి.ఆర్.శర్మ, చొక్కాపు వెంకటరమణ, డా. దాసరి వెంకటరమణ, డా. అమరవాది నీరజ, చంద్రశేఖర ఆజాద్, డి.కె.చదువుల బాబు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరులు కవయిత్రి మొల్ల ను ఆదర్శంగా తీసుకొని ఎదగాలి

**మొల్ల విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే కసిరెడ్డి, తల్లోజు ఆచారి**



**తలకొండపల్లి మే25, ప్రభాతవార్త;** రాష్ట్రంలోని కుమ్మర కులస్తులు ఆర్థిక రాజకీయంగా ముందుకెళ్లేందుకు వారి కులానికి చెందిన కవయత్రి మొల్లనుఆదర్శంగాతీసుకోవాలనికల్వకుర్తిఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి, బిసి కమిషన్ జాతీయ మాజీ సభ్యులు టి. ఆచారి లు అన్నారు. ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా తల కొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కవయిత్రి ఆతకూరి మొల్ల విగ్రహాన్ని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు టి ఆచారి, కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికూడా జయంత్ రావులు ఆవిష్కరణ చేశారు. అనంతరంకల్వకుర్తిఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు మొల్ల విగ్రహానికి పూలమాలు వేశారు. అనంతరం స్థానిక దేవకి గార్డెన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆచారి, రాష్ట్ర అధ్యక్షులు జయంత్ రావు మాట్లాడుతూ పూర్వకాలంలోనే చదువు లేని సమయంలో కవయిత్రి మొల్ల పట్టుదలతో రామాయణం రచించి పేరు ప్రతిష్టలు పొందారని, కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని కుమ్మరి కులస్తులు ఆర్థికరాజకీయ విద్యారంగంలో ఎదిగేందుకు చైతన్యం కావలసిన అవసరంఉందన్నారు. ఆయా రాజకీయ పార్టీలు కుమ్మరి కులస్తులను ఓటుబ్యాంక్‌గానేవాడుకున్నాయనివారికి ఎటువంటి సహకారాలు గుర్తింపు ఇవ్వలేదని వారు చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని కుమ్మరి కులస్తులందరూ ఐకమత్యంతో ఉండి విద్య తోపాటు తమ హక్కులకోసంపోరాటంచేయవలసిన అవసరం ఉందని నాశనమవుతున్న తమ వృత్తిని కాపాడుకోవాలని అందుకు ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు. అంతకుముందు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి తమకు ఎన్నో సమస్యలు తమకు ఎన్నో సమస్యలు ఉన్నాయని ఉన్నాయని, తమ వృత్తిలో భాగంగా కుండలు చేసుకునేందుకు ప్రభుత్వ భూముల్లో మట్టిని తెచ్చేందుకు ఇబ్బందులు ప్రభుత్వ భూముల్లో మట్టిని తెచ్చేందుకు ఇబ్బందులు గురవుతున్నామని, కలప కొరత తీవ్రంగా ఉందని, అంతరించిపోతున్న తమ వృత్తులు కాపాడుకునేందుకు ప్రభుత్వం రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించి కుమ్మరులకు శిక్షణ ఏర్పాటు చేయాలని వారు కోరారు. న్యాయమైన కుమారుల డిమాండ్లు పరిశీలించి న్యాయం చేస్తానని ఈసందర్భంగా ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, రాష్ట్ర నాయకులు నాగ పరిమళ, రాజలింగం, వెంకటేష్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్, మాజీ సర్పంచులు భిక్ కుమార్, యాదయ్య ,సురేష్, దాసరి యాదయ్య, శంకర్ నాయక్, బిజెపి నాయకులు పాండు ప్రసాద్, నీలకంఠం పాండు, కుమార సంగం మండల అధ్యక్షులు నాగేష్, దుగ్గపురం బాలకృష్ణ బుచ్చయ్య శ్రీనివాస్ రమేష్ ,కార్యదర్శి తిరుపతి, కుమార్, రవి యాదగిరి దశరథం పాండు బాలస్వామి వెంకటేష్ మల్లేష్ బాలకృష్ణ శ్రీను బాలరాజ్, తోపాటు ఆయా గ్రామాల కుమ్మరి కులస్తులు పాల్గొన్నారు.

## బీసీలంతా ఏకతాటిపైకి రావాలి



**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే25:** ప్రస్తుత తరుణంలో బీసీలంతా ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీసీసే ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ పిలపునిచ్చారు. మండల పరిధిలోని కాశిరెడ్డిగూడ గ్రామంలో బీసీసేన నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జలజ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిఒక్కరు ఐక్యంగా ఉండాలని, రాబోయే ఎన్నికల్లో మహిళలను సర్పంచులు,జడ్పీటీసీలు, ఎంపీటీసీలుగా పదవులు రావాలని పేర్కొన్నారు. గ్రామ నూతన మహిళా కమిటీ అధ్యక్షురాలిగా కూచూరి అనురాధ, ఉపాధ్యక్షురాలిగా కూచూరి నర్సమ్మ, ప్రధాన కార్యదర్శిగా గోవ అలవేలు, కార్యదర్శిగా చాకలి చిట్టి, సహాయ కార్యదర్శిగా చాటి చిట్టిలను ఎంపిక చేశారు. అదేవిధంగా బీసీసేన ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు మేకల వెంకటేష్ ఆధ్వర్యంలో బీసీసేన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా బోయ శేఖర్, ఉపాధ్యక్షుడిగా మంగలి తరుణ్, ప్రధాన కార్యదర్శిగా బూత శివ ముదిరాజ్, కార్యదర్శి కురువ శివ, కోశాధికారిగా నందరాజు గౌడ్, సలహాదారుగా కూతురి కృష్ణ గౌడ్, సలహాదారులుగా

## ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన పూర్వ విద్యార్థులు



**షాబాద్, మే 25, ప్రభాతవార్త:** మానవుడు భక్తి భావాన్ని కలిగి ఉంటే మానసికంగా ప్రశాంతతను పొందుతాడని గ్రంథాలయాల సంస్థ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం షాబాద్ మండలంలోని ఆస్పల్లిగూడ గ్రామంలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాలలో ఎలుగంటి మధుసూదన్ రెడ్డి,సతీమణి ఎలుగంటి కవితా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుఅనంతరం బీరప్ప ఉత్సవాల ఖర్చులు నిమిత్తం ఆలయ కమిటీ సభ్యులకు రూ 51,000/ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలుగంటి ప్రతాప్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని కానిస్టేబుల్ మృతి

**శంషాబాద్, మే 25, ప్రభాతవార్త :** హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద షాపూర్ వద్ద జరిగినప్రమాదంలోవిధినిర్వహణలోఉన్న కానిస్టేబుల్ మరణించడంతో పాటుమరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్ పోలీస్ స్టేషన్ సమీపంలో శనివారం రాత్రి జరిగింది. పెద్ద షాపూర్ వద్ద ఓ ప్రమాదం జరిగి ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. దీనితో వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి గురైన వాహనాన్ని పక్కకు తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేస్తుండగా మరో లారి వేగంగా వీరిపై దూసుకు వచ్చింది. ఈ ప్రమాదంలో విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ అక్కడికక్కడే మరణించాడు. మృతుడు విజయ్ కుమార్ షాబాద్ మండలం కురువగూడ గ్రామానికి చెందిన వ్యక్తి . ఈ ప్రమాదంలో మరో ముగ్గురు కానిస్టేబుల్ లకు గాయాలయ్యాయి. ప్రమాదానికి గురైన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. విధి నిర్వహణలో ఉన్న విజయ్ కుమార్ దుర్మరణం పాలవడం పట్ల పోలీసులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## ఆగి ఉన్న లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

**నందిగామ మే 25 ప్రభాతవార్త :** నందిగామ మండలం 44 వ బైపాస్ జాతీయ రహదారిపై శనివారం రాత్రి ఆగి ఉన్న లారీ ఢీకొని జయప్రకాశ్ రెడ్డి (30) అనే వ్యక్తి దుర్మరణం పాలైనట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. జడ్చర్ల నుండి హైదరాబాద్ మోటార్ సైకిల్ పై వస్తుండగా నందిగామ మండలం ధన్సింగ్‌తండావద్ద ఆగి ఉన్న లారీని బైక్ ఢీ కొట్టింది అన్నారు. మృతుడు మెడికల్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్నట్లు, ఇటీవలే ఆయన విడాకులుతీసుకున్నట్లుచెప్పుకొచ్చారు. ఈసంఘటనపైమృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ నేతృత్వంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ చెప్పారు.

## దేశ భవిష్యత్తు కోసం స్వాతంత్ర్య పోరాటం

**సైఫాబాద్, మే 25 ప్రభాతవార్త:** ఉన్నతమైన లక్షా ్యలతో ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్ (ఇప్టా) ప్రారంభమైందని, యుద్ధాలకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్య పోరాటం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరులో కళారూపాలను తయారు చేసి జన చైతన్యంలోకి వచ్చి హుతమించిన సంస్థ తెలంగాణ ప్రజా నాట్యమండలి అని ఇప్టా జాతీయ ఉపాధ్యక్షుడు కందిమల్ల ప్రతాప్‌రెడ్డి చెప్పారు. ఇప్టా 83వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్ ఎదుట మాదాల రంగారావు చిత్రపటానికి పూలమాల వేసి, జెండా ఆవిష్కరించి మాట్లాడారు. దేశ భవిష్యత్తు కోసం స్వాతంత్ర్య పోరాటం నాడు జరిగిందని, నేడు కులం, మతం పేరిట ప్రజలు కొట్టుకు చస్తున్నారని, కుల రహిత సమాజం కోసం కళాకారులు తమ కళలను సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ప్రముఖ విప్లవ నటుడు, దర్శకుడు మాదాల రంగారావు జయంతి సందర్భంగా ఎర్ర మల్లెలు, ఎర్ర సూర్యుడు, విప్లవ శంఖం సినిమాలోని పాటలు పాడి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కురిమిద్ద శ్రీనివాస్, పల్లె నరసింహ, కన్నం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గురువు వినీత శ్రీనందన్ శిష్య భరత నాట్య అరంగ్రేటం కన్నుల పండుగ

**చిక్కడపల్లి, మే 25 ప్రభాతవార్త:** సురభి అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నిర్వహణ లో ప్రముఖ భరత నాట్య గురువు వినీత శ్రీనందన్ శిష్యులు ధృతి సుహానీ,ఆరాధ్య, అద్వైత,కృషి భరత నాట్య అరంగ్రేటం ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై కన్నుల పండుగగా ప్రదర్శించారు. తొలి అంశం గణేశ్ కౌతం తో ఆరంభించి భరత నాట్య కళాకారులకు పరీక్ష వంటివైన అలరేపు,జతి స్వరం, శబ్దం, వర్ణం అంశాలు పద ముద్రలు లో మెలుకువలు అభినయ పూర్వకం నర్తించారు. గురువు వినీత, కృష్ణన్ తో కలిసి నట్టువాంగం చేయగా సురేష్ బాబు గాత్రం లయ బద్ధం గా ఉంది మృదంగం పై హారి దేవ్,వేణువు పై మురళీధరన్, వీణ పై మురళీ కృష్ణ సహకరించి నాట్యం ను రక్తి కట్టించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పాల్వంచ ప్రాంతానికి చెందిన నలుగురు బాలికలు భరత నాట్యం లో పూణే కు చెందిన వినీత శ్రీనందన్ వద్ద భరత నాట్యం లో శిక్షణ పొందటం విశేషమన్నారు. ఆ నలుగురు తొలి ప్రదర్శన లోనే ప్రతిభ చూపారని అభినందించారు. గురువు వినీత శ్రీనందన్ మాట్లాడుతూ తాను పూణే లో వుండి కరోనా సమయం లో పాల్వంచ లో ఉన్న ధృతి, సుహానీ, ఆరాధ్య, అద్వైత కృషి లకు నాలుగేళ్ళు భరత నాట్యం లో శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. వేదిక పై బి లక్ష్మ తదితరులు నర్తకి మణులను అభినందించారు.